సల్ఫర్ ధర్మాలు - సల్ఫర్ డై ఆక్సైడ్ తయారీ

1. రసాయనాల రాజుగా పేరుగాంచిన ఆమ్లం?

జ. సల్ఫ్యూరికామ్లం

2. సల్ఫ్యూరికామ్లాన్ని వ్యాపార సరళిలో తయారుచేసే విధానాలు?

జ. 1) స్పర్శ విధానం 2) లెడ్ చాంబర్ విధానం

3. స్పర్శా విధానంలో ఏర్పడిన సల్ఫర్ డై ఆక్సైడ్‌లో ఏ మలినాల వల్ల ఉత్ప్రేరక సామర్థ్యం తగ్గుతుంది?

జ. ఆర్సనిక్ మలినాలు

71. స్పర్శా విధానంలో సల్ఫర్ డై ఆక్సైడ్‌ను సల్ఫర్ ట్రై ఆక్సైడ్‌గా మార్చడానికి ఉపయోగించే ఉత్ప్రేరకం?

జ. V_2O_5 (వెనెడియం పెంటాక్సైడ్)

72. డై సల్ఫ్యూరికామ్లం ($H_2S_2O_7$)కు మరో పేరు?

జ. ఓలియం

73. డై సల్ఫ్యూరికామ్లం ఏర్పడానికి SO_3 కి కలపాల్సింది?

జ. గాఢ H_2SO_4

74. సల్ఫ్యూరికామ్లం ఏర్పడటానికి ఓలియంకు కలపాల్సిన పదార్థం?

జ. నీరు

75. సల్ఫ్యూరికామ్లంను మరిగించినప్పుడు ఏర్పడేది?

జ. తెల్లని దట్టమైన సల్ఫర్ ట్రై ఆక్సైడ్

76. ఏ ఆమ్లాన్ని నీటిలో కరిగిస్తే అధిక ఉష్ణం వెలువడుతుంది?

జ. H_2SO_4

77. సల్ఫ్యూరికామ్లాన్ని ఏ విధంగా విలీనం చేయాలి?

జ. నీటికి సల్ఫ్యూరికామ్లాన్ని చుక్కలుగా కలపాలి.

78. సల్ఫ్యూరికామ్లంతో చర్య పొందని లోహాలు?

జ. బంగారం, ప్లాటినం

79. సల్ఫ్యూరికామ్లంను వియోగం చెందించగా ఏర్పడేవి?

జ. H_2O, SO_2, O

80. నీలి కాపర్ సల్ఫేట్‌కు H_2SO_4 ను కలిపినప్పుడు రంగును కోల్పోయే ప్రక్రియ?

జ. నిర్జలీకరణం

81. సల్ఫ్యూరికామ్లానికి నీటిలో కరిగే స్వభావం?

జ. అధికం

82. నీలి రంగు $CuSO_4$ సల్ఫ్యూరికామ్లంతో రంగును కోల్పోయి ఏర్పరచేది?

జ. అనార్ద్ర $CuSO_4$

83. పిండి పదార్థం సాంకేతికం?

జ. $(C_5H_{10}O_5)n$

84. చక్కెరకు కొన్ని చుక్కలు సల్ఫ్యూరికామ్లంను కలిపితే ఏర్పడే నల్లని పదార్థం?

జ. కార్బన్

85. చక్కెర రసాయన సాంకేతికం?

జ. $(C_{12}H_{22}O_{11})$

86. వాహనాల బ్యాటరీ నిలువ చేయడానికి ఉపయోగించేది?

జ. H_2SO_4

87. నీటి ఊటల్లో, బొగ్గు పరిశ్రమల వద్ద ఎక్కువగా ఉండే వాయువు?

జ. H_2S

88. హైడ్రోజన్ సల్ఫైడ్‌ను తయారు చేయడానికి ఉపయోగించే కొలిమి?

జ. కిప్పు పరికరం

89. H_2S తయారీలో ఫెర్రస్ సల్ఫైడ్‌కు కలపాల్సిన ఆమ్లం?

జ. సజల HCl లేదా H_2SO_4

హైడ్రోజన్ సల్ఫైడ్ తయారీ

90. కిప్పు పరికరం ద్వారా H_2S తయారీలో పరికరం రెండో అరలో ఉంచే పదార్థం?

జ. FeS (ఫెర్రస్ సల్ఫైడ్)

91. హైడ్రోజన్ సల్ఫైడ్ నీటిలో కరిగే ఘనపరిమాణం?

జ. 1 మి.లీ. నీటిలో 3 మి. లీ. H_2S

92. హైడ్రోజన్ సల్ఫైడ్‌ను గాలిలో ఎక్కువగా మండిస్తే ఏర్పడేది?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్

93. హైడ్రోజన్ సల్ఫైడ్ ఓ?

జ. క్షయకరణి

94. $2H_2S + O_2 \uparrow \rightarrow 2H_2O +$ _____?

జ. సల్ఫర్ (S)

95. మాంగనీస్ సల్ఫేట్ సాంకేతికం?

జ. $MnSO_4$

96. హైడ్రోజన్ సల్ఫైడ్‌కి లెడ్‌నైట్రేట్‌ను కలుపగా ఏర్పడే అవక్షేపం?

జ. నల్లని లెడ్ సల్ఫైడ్

97. ప్రయోగ శాలలో కిప్పు పరికరాన్ని ఉపయోగించి తయారు చేసే పదార్థం?

జ. హైడ్రోజన్ సల్ఫైడ్

98. లెడ్ చాంబర్ పద్ధతి ద్వారా తయారు చేసే ఆమ్లం?

జ. H_2SO_4

99. హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువును ఊర్ధ్వముఖ స్థాన చలనం చెందించి గ్రహించడానికి కారణం?

జ. గాలి కంటే బరువైంది

100. హైడ్రోజన్ సల్ఫైడ్‌తో కాపర్ సల్ఫేట్ చర్యను రాయండి?

జ. $H_2S\uparrow + CuSO_4 \rightarrow CuS\downarrow + 2H_2SO_4$

101. H_2S నీటిలో కరిగించినప్పుడు ఏర్పడిన ద్రావణం నీలి లిట్మస్‌ను ఎరుపుగా మార్చితే H_2S లక్షణం?

జ. ఆమ్ల స్వభావం

102. హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువులోకి క్లోరిన్ వాయువును పంపితే అవక్షేపంగా ఏర్పడేది?

జ. సల్ఫర్

103. మంచి ఆక్సీకరణి, నిర్జలీకరణంగా పనిచేసేది?

జ. H_2SO_4

104. బట్టల సబ్బుల తయారీలో ఉపయోగించేది?

జ. H_2SO_4

105. రంగు, వాసన లేని నూనె వంటి ద్రవంగా ఉన్న ఆమ్లం?

జ. H_2SO_4

106. నిర్జలీకరణ చర్య అంటే?

జ. పదార్థంలోని నీటిని గ్రహించే గుణం

107. సల్ఫ్యూరికామ్లం కార్బొనేట్‌లతో చర్య చెంది కార్బన్ డై ఆక్సైడ్ ఏర్పడే సమీకరణం?

జ. $Na_2CO_3 + H_2SO_4 \rightarrow Na_2SO_4 + H_2O + CO_2\uparrow$

108. $2KMnO_4 + 3H_2O + 5H_2S \rightarrow K_2SO_4 + 2MnSO_4 + 8H_2O + 5S$ చర్య నుంచి గ్రహించేది?

జ. హైడ్రోజన్ సల్ఫైడ్ క్షయకరణిగా పనిచేస్తుంది

109. $Cu + 2H_2SO_4 \rightarrow$ _____ రసాయన సమీకరణాన్ని పూరించండి?

జ. $Cu + 2H_2SO_4 \rightarrow CuSO_4 + 2H_2O + SO_2\uparrow$

110. ఏ పద్ధతిలో తయారు చేసిన సల్ఫ్యూరికామ్లం స్వచ్ఛం, గాఢంగా ఉంటుంది?

జ. స్పర్శ విధానంట